

# దోషులెవరు?

మాదిరెడ్డి సులోచన

రవికిరణ్ సంతోషంగా, ఎవరెస్ట్ ఎక్కిన ఆనందంగా రూమ్‌కు వచ్చాడు.

"నువ్వు ఫస్ట్ క్లాసులో పాసయ్యావు .... నా!" అన్నాడు రూమ్‌మేట్ గోపాల్.

"నీకెలా తెలుసురా! ...." అన్నాడు పొంగిపొర్లే ఆనందంతో.

"నీ ముఖం చూసి చెప్పగలనురా." అన్నాడు- సగర్వంగా. గోపాల్ ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడు. రవికిరణ్ ఫస్ట్‌క్లాసులో పాసయ్యాడు. ఇద్దరూ ఒక ఊరువారు.

"నాన్నకు ఫోన్ చేద్దాంరా," అన్నాడు రవికిరణ్.

ఇద్దరు కలిసి, ఓ కొట్టుకెళ్లి ట్రంక్ బుక్ చేసారు. వాళ్ళ అదృష్టం బావుంది. రవికిరణ్ నాన్నే యెత్తాడు. ఫోన్

"నాన్నా! ఇంటర్ నేను .... నేను ఫస్ట్ క్లాసులో పాసయ్యాను" తండ్రి సంతోషించాడు.

"రవీ! ఇదిగో .... వందరూపాయల వరకు ఖర్చు అయినా పరవాలేదు. ఘనంగా పార్టీ ఇచ్చెయ్యి .... ఇక్కడ అనంతు మామ పార్టీ అని గొడవ చేస్తున్నాడు. నువ్వు లేకుండా యెలా? వచ్చేయి...." అని ఫోన్ పెట్టేసాడు.

రవికిరణ్ వెంటనే స్నేహబృందాన్ని పిలిచి పార్టీ ఏర్పాటు చేసాడు,

"ఒరేయ్ రవీ! మీ నాన్న చాలా మంచివాడురా. ఇలా కొడుకులనర్థం చేసుకునే తండ్రులు తెందరుంటారు? నీ చదువుకు పెట్టిందే దండగ అంటారు." స్నేహబృందం అభినందించారు. ఆ శుభసందర్భంలో ఓ పెన్ను బహూకరించారు. "ఒరేయ్ ఉడ్ బి ఇంజనీరు మమ్మల్ని గుర్తుపెట్టుకోవాలని ఈ చిరు కానుక." అన్నారు.

"ఇంకా ఎంట్రెన్స్ ఉన్నదిక దా." అన్నాడు

ఆ.... మర్నాడు ఊరెళ్లాడు-

తల్లి ఎఱ్ఱనీళ్ళతో దిష్టితీసింది.

తండ్రి కళ్లు తడి అయ్యాయి,

"రవీ! నాకు చదువుకోవాలని ఉన్నా అవకాశం రాలేదు. నువ్వు చదువుకుని ఇలాగే ప్రతి యేడు ఫస్ట్‌న పాసవ్వాలి".

"అలాగే నాన్న...." అన్నాడు.

ఆ సాయంత్రమే తనతోటి వ్యాపారస్తులనందరిని పిలిచి పార్టీ ఇచ్చాడు. అందరూ తండ్రీ కొడుకులను పొగిడేవారే-"మీరు కష్టపడుతున్నందుకు అబ్బాయి ఫస్టున పాసయ్యాడు. అదే కావాలయ్యా" అన్నాడు, అనంతు, అతని స్నేహితుడు.

రవి కిరణ్ తండ్రి సురేంద్రకు కొండంత సంతోషం కలిగింది. అతనికి ముగ్గురు పిల్లలు తల్లి తండ్రుల పోరు పడలేక చదివించాలని ఉన్నా, పెద్దకూతుర్ని అక్క కొడుక్కు ఇచ్చి చేసాడు. వారు పాడి పంటలతో బాగానే ఉన్నారు రెండవవాడు రవికిరణ్, మూడోది సంధ్య. సంధ్య స్థానిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతోంది.

"ఏమండీ పార్టీకి అల్లుడినీ అమ్మాయినీ పిలవలేదు" అన్నది సురేంద్ర భార్యశ్యామల.

"నీకు అన్నీ అయిపోయాక గుర్తుకు వస్తాయి. కార్యేషు మంత్రి అన్నారు." అని విసుక్కున్నాడు.


"అదసలే ఉడుక్కుంటుంది. మగ పిల్లాడని సిటీలో చదివిస్తున్నారు అంటుంది," అన్నది శ్యామల.

పెద్ద పిల్లకయినా ఏ మంత వయసుందని పద్దెనిమిదేళ్లుంటాయి. ఇంకా పసితనము వదలలేదు. తనను చదివించకుండా మెట్రిక్‌తో ఆపారని చెబుతుంటుంది.

"రవీ! వెళ్ళి ఒక కిలో మిఠాయి ప్యాక్ చేయించుకుని అక్కయ్య ఊరెళ్ళి పాసయిన శుభ సందర్భంలో అని ఇచ్చిరారా" అన్నాడు సురేంద్ర.

"ఇప్పుడే యెందుకునాన్నా పేపర్లో రిజల్ట్స్ రానీ" అన్నాడు రవి. తండ్రి ఖర్చు పెట్టాడు. తను చదివి పాసయ్యాడు, అంత మాత్రానికే గొప్ప అయినట్టు పార్టీలు యెందుకో రవికి అర్థంకాలేదు. స్నేహబృందం అంటే అదో ఆనవాయితీ.

"పేపర్లో వచ్చాక మళ్ళీ వస్తావా! ఎంట్రెన్స్‌కు తయారు చెయ్యకూడదూ."




అన్నాడు.

"అవునురా రవీ. నేను మరిచే పోయాను సుమా. ఆ ప్రక్కనే మీ తాతయ్యా, నాయనమ్మ ఉంటారు. చెప్పలేదని గొడవచేస్తారు. మంచి పావుకేజి స్వీటు తీసుకువెళ్లు" అన్నది శ్యామల. రవికిరణ్ తండ్రిమాట కాదనలేక, రెండు స్వీట్ ప్యాకెట్స్ తీసుకుని, సైకిల్ పై అక్కఊరు వెళ్ళాడు. విషయం విన్న బావ చాలా సంతోషించాడు. అక్క కూడా తమ్ముడు అప్పుడే ఇంజనీరయినంత సంబర పడింది. రవి కిరణ్ భోజనంచేసి విశ్రాంతి తీసుకుని వెళ్తానని బయలు దేరాడు.

"రేపు వెళ్లవోయ్! సాయంత్రం నీకు చిన్న పార్టీ ఇస్తున్నాను." అన్నాడు బావ

"అవున్రా! నువ్వు ఉండాలి మా మరదలు, బావ కొడుకులకు వేలకు వేలు పోసి హాస్టల్లో ఉంచి చదువు చెప్పిస్తున్నాను. ఒక్కడయినా సరిగ్గా చదివిన పాపాన పోతున్నారా? కాస్త నిన్ను చూసి బుద్ధి తెచ్చుకుంటారు. అన్నది" అక్కసబిత.

"వద్దక్కా! నాకు బిడియంగా ఉంది" అన్నాడు రవి కిరణ్ ఇబ్బంది పడుతూ.

"సిగ్గు, బిడియం ఫేలయినవాళ్ళుపడాలిరా. నీకేం బంగారు కొండవి." అన్నది రవి కిరణ్

....తండ్రికి ఊహాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రతి క్లాసు ఫస్ట్‌న పాసవుతుంటే రవికిరణ్ కోసం తను ప్రత్యేకంగా ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉండదు. స్కాలర్‌షిప్ వస్తుంది. అతని చదువు ఓ దారిలో పడితే కాస్త డబ్బు ఆదాచేసి, సంధ్యకు మంచి సంబంధం చూడాలి. పిచ్చిపిల్ల. ఇంట్లో ధన రాసులు పోసామనుకుంటుంది.

అన్నయ్య ఇంజనీరయితే నేను డాక్టరీ చదువుతానంటుంది. డాక్టరీలో సీటంటే మాటలా! ఒకప్పుడు తెలివి తేటాలుంటే సీటు వస్తుందని నమ్మకముండేది. ఇప్పుడదో పెద్ద వ్యాపారమయిపోయింది, అనుకున్నాడు.

"బండి వచ్చి ఉంటుంది. వీడింకా రాలేదేం?" రవి తల్లి వచ్చి, తండ్రిని అడిగి వెళ్ళింది.

"వస్తుండాలిలేవే. పాసయిన సంతోషంలో షాస్కు వేసుకుంటారు." అన్నాడు ఆయన స్నానానికి వెళుతూ.

అతను స్నానం చేసి వచ్చినా, రవి రాలేదు. పది గంటలు దాటింది.

"ఒకసారలా స్టేషన్ వైపు వెళ్తారా!"

"బండి లేటేమో...." అనుకున్నారు.

'మరోగంట' గడిచింది. రవికిరణ్ రాలేదు.

## చూపు

మేం ఫిర్యాదు చేయటంలేదు
మేం పని లేకుండానూ లేము
మేం చూస్తున్నాం
మేం ఎదురు చూస్తున్నాం
మేం వుంటున్నాం

మేం తింటున్నాం
పచ్చగడ్డి మైదానాల్ని
జాతీయ సంపదను
చేతి గోళ్ళను
గతాన్ని.

వీధులన్నీ నిర్జీవంగా ఉన్నాయ్
సహకారం పోట్లాడు కుంటోంది
సైరన్ నిశ్శబ్దంగా వుంది
సమస్తం కదలి పోయింది

చావు తన వీలునామా రాసుకుంటోంది
వర్షం చినుకుగా పడుతోంది
యుద్ధం ఇంకా ముగియలేదు
అక్కడ దానికి తొందర లేదు

మేం గడ్డి తింటున్నాం
మేం జాతీయ సంపదను తింటాం
మేం చేతి గోళ్ళను తింటాం
మేం గతాన్ని తింటాం

మమల్ని ఓదార్చడానికి ఏంలేదు
మేం చెప్పడానికి ఏంలేదు
మేం మాత్రం ఉన్నాం

కాలం గడియారంలో తిరుగుతోంది
మమ్మల్ని మేం ఖాళీ చేసేసుకున్నాం
జమా ఖర్చుల బిల్లు చెల్లించాలి
ఉతక వలసినవి చాలా ఉన్నాయ్
ఆఖరి బస్సు పక్కనుంచి వెళుతోంది
అది ఖాళీగా ఉంది.
మేం ఫిర్యాదు చెయ్యం
మరెందుకా ఎదురు చూపు??

పాణి

తల్లికీ, తండ్రికీ ఆందోళన పెరిగింది.

"ఒకసారి స్టేషన్‌కు వెళ్ళి వస్తాన శ్యామలా" సురేంద్ర షర్ట్ వేసుకుని స్టేషన్‌క బయలు దేరాడు. స్టేషన్లో ఎంక్వయిర్ చేస్తే బండి సరియైన సమయానికి వచ్చి వెళ్ళిందని తెలిసింది. సురేంద్రకు ఆదుర్దా పెరిగింది. తనిటురాగానే ఇంటికి వెళ్ళాడేమోనని ఇంటికి వచ్చాసాడు. శ్యామల వాకిట్లోనే నిలబడింది.

"ఏమండీ, బండి రాలేదా?"

"బండివచ్చి వెళ్ళిందట"అన్నాడు సురేంద్ర, ౨తనికి ఆదుర్దా పెరిగి పోయింది. రవికిరణ్ స్నేహితుల ఇళ్ళకు వెళ్ళాడు.

"నిన్న సాయంత్రమే కనిపించాడండి, ఈ రోజు సినిమాకు తీసుకు వెళ్తా నన్నాడు" అన్నారు.

కాళ్ళీడ్చుకుంటూ ఊరంతా తిరిగాడు. రవి రణ్ జాడే కనిపించలేదు.. సిటీకి వెళ్లాడా న్న అనుమానం వచ్చింది. వెంటనే అతను ళ్ళీ స్టేషనుకు వచ్చేసాడు.

"పిల్లాడు ఏమయినట్టండీ?" ఏడుస్తూ శ్యామల అతని వెంటవచ్చింది.

"ఛ....ఏమిటా ఏడుపు-వయసులో ఉన్న ల్లలు-ఫస్టున పాసయ్యాడన్న సంతోషంతో, హోటల్‌కో, సినిమాకో వెళ్ళి వుంటాడు." ని సురేంద్ర గసిరాడు. స్టేషన్‌లో వాకబు ద్దామంటే స్టేషన్ నిర్మానుష్యంగా ఉంది. గ్నల్ దగ్గర ఏదయినా రిపేరో,ఏమో, రేల్వే వారు అక్కడున్నారు.

బయటికి వచ్చి, అక్కడ టీ కొట్టు పెట్టు న్న అప్పయ్యను అడిగాడు, హైదరా ద్ వెళ్లే బండి వెళ్ళిందా అని.

"గంటసేపయిందయ్యా! ఏంది గట్లడుగుతవు న్నాపని ఉందా!" అప్పయ్య టీ కలపనా ఎట్టు ఆశగా చూశాడు.

"అదికాదు అప్పయ్యా! మా అబ్బాయి ఇటు ఏమన్నావచ్చాడా!"

"ఈ బండికి చూడలేదయ్యా పొద్దున సిటీ న డి వచ్చేబండికోసం వచ్చిండు. బండెల్లి పో యినంక గాబెంచిమీద కూసోనే పేపర్ స ండయ్య."అన్నాడు.

"అలాగా! అప్పటి నుండి ఇంటికే రాలేదు.

"పొద్దున 'చా' గిరాకి ఉంటది. ఇగ నేను చ డలేదయ్యా." అన్నాడు. భార్యా భర్తల కే తోచలేదు. కొత్త సినిమా అయితేనే మ ర్నింగ్ షో ఉంటుంది. ఆరోజు కొత్త సిని మా కూడా కాదు. మరేమయి ఉంటుంది. ఒక వేళ పట్టణం వెళ్ళి సినిమాచూస్తారా!

సురేంద్ర రవిని బాగా యెరుగును. అలా బా ధ్యతా రహితంగా వెళ్ళే కుర్రాడుకాదు. స్నే హితుల బలవంతంపై వెళ్ళాడేమో, భార్యాభర్తలు ఇంటికి వచ్చేసరికి మధ్యా హ్నము భోజనానికి సంధ్య వచ్చింది.

"ఫస్టున పాసయ్యాడుగా, స్నేహితులు బలవంతం చేసి ఉంటారు. రండమ్మా భోజ నం చేద్దాం." అన్నది సంధ్య.

"నువ్వు భోజనం చెయ్యవే" విసుక్కుంది శ్యామల.

"ప్రతి విషయానికి కంగారు పడతారే మమ్మా. మొన్న తాతయ్య దగ్గరకు వెళ్తే అలాగే చేసారు." విసుక్కుంది సంధ్య.

ముగ్గురూ భోజనానికి కూర్చున్నారు.

"సంధ్యా...." ప్రక్కింటి లత వచ్చింది.

"ఏమిటే?" సంధ్య అడిగింది.

"మీ అన్న....రవికిరణ్....రవి...." ఆ అమ్మాయి చెప్పలేకపోయింది.

"ఫస్ట్ క్లాసులో పాసయ్యాడు. ఈ రోజు సాయంత్రం నేనే అందరికి చెబుదాం అను కున్నాను...." అంటుండగానే ఆమె వెనుక పోలీసులు, కొందరు తెలిసినవారున్నారు.

"ఏమిటి ఇన్‌స్పెక్టరుగారూ!" కంగారుగా లేచాడు సురేంద్ర.

"ఒక్కసారి మీరు మాతో వస్తారా!" విచార, గంభీర వదనంతో అడిగాడు.

"యెక్కడికి?"

"రండి...." అతను జవాబు చెప్పక ముం దుకు నడిచాడు.

"యెక్కడికండీ...." అంటూనే శ్యామల, సంధ్య యెక్కారు జీపులో. చుట్టూచేరిన జనం కన్నీరు కారుస్తున్నారు.

"అయ్యో పాపం!"

"ఒక్కడే మగబిడ్డట" అనుకుంటున్నారు. పోలీసు జీపు, రైల్వే అవుటర్ సిగ్నల్ దగ్గ రకు వెళ్ళింది. పోలీసులు జనాన్ని తప్పించారు. పరుగుపెట్టిన శ్యామల ఒక్కసారి కేకవేసి, నేల కూలింది.

"రవీ...." అన్న ఆమె పిలుపు, భూమ్యా కాశాన్ని ఒక్కటి చేసింది.

రవి కిరణ్ తల మొండెం వేరయి పడి ఉన్నాయి.

"ఇన్‌స్పెక్టరుగారూ...."సురేంద్ర అరిచి. వళ్ళి కొడుకు శరీరాన్ని నిమిరాడు.

"రవీ....కాదు....కాదు. నా రవికేం కాలేదు. ఏం కాదు...."

"రిలాక్స్ మిస్టర్.... సురేంద్రా! రిలాక్స్. అయితే ఈ అబ్బాయి మీ కొడుకేనన్నమాట" అన్నాడు.

అక్కడున్న ఆడవారు శ్యామలకు ఉప చారాలు చేస్తున్నారు. సంధ్య కాళ్ళమధ్య

తల పెట్టుకుని కూర్చుంది.

"నో.... నా కొడుకునెవరో హత్య చేశారు.. వాడు అభివృద్ధిలోకి వస్తే చూడలేక చంపేయారు "....నో....నో...." జుట్టు పీక్కున్నాడు సురేంద్ర.

"ఇదిగో ఈ దస్తూరిదే మీ అబ్బాయి దేనా?" ఇన్‌స్పెక్టర్ ఓ నలిగి పోయిన ఎక్సర్‌సైజ్ బుక్‌లోని కాగితం అందించాడు.

"ఏది...." అందుకుని చదివాడు.

"నాన్నా!

నాకు స్నేహితులు కానుకగా ఇచ్చిన ఈ పెన్నుతో కడసారి వ్రాస్తున్నాను. నా చావుకు యెవరూ కారణం కాదు. నేనే- ఇంటర్ మీడియెట్ బోర్డ్ వారు అబద్ధం చెప్పారో, నా కృషి నన్ను మోసం చేసిందా, అర్థం కావటం లేదు. ఫస్ట్ క్లాసులో పాసయినట్టు బోర్డ్‌లో చెప్పారు. బోర్డ్ వాళ్లు పొరపాటు చేస్తారా అన్న ఉద్దేశంతో నేను అందరికీ చెప్పాను. మీరంతా అదే ఘన కార్యం చేసినట్టు పార్టీలు, పండుగలు చేసారు. ఈ రోజు పేపర్లో నా నంబరు లేదు. నేను ఫేలయ్యాను. నా ముఖం మీ అందరికెలా చూపను, అందరూ అవమానిస్తే యెలా భరించను! అందుకే.... అందుకే నన్నెవరు అవమానించని చోటుకు వెళ్తున్నాను. పరీక్ష తప్పి, మీకు ముఖం చూపించలేను "మీరు నాకోసం ఖర్చుపెట్టిన ఒక్కొక్క పైసకి యెంత శ్రమించారో తెలుసు నాన్నా....ఇక కష్ట పెట్టను...."

"రవీ.... రవీ.... యెంతపని చేసావురా." సురేంద్ర తలబాదుకున్నాడు.

"ఒక్కసారి కాదురా ఇంకా నాల్గు సంవత్సరాలు ఫేలయినా చెప్పించే వాడని.... అంటూ బావురుమన్నాడు.

తల్లితండ్రుల ఏడ్పులమధ్య పోలీసులు పంచనామా జరిపారు.

సాయంత్రం ఏడింటికి శవం అప్పగించారు. హృదయవిదారకంగా ఏడుస్తూ రవికిరణ్‌కు అంత్యక్రియలు చేసారు. సవితను చూచి తల్లి బావురుమన్నది.

"కొడుకు ఉద్ధరిస్తాడని సిటీలో చదివిస్తున్నావు అనేదానవు సవితా! నా కొడుకు ఉద్ధరించాడు చూడవే...."

"అమ్మా....అమ్మా! అలా అనకమ్మా.... మాకు చదివే అవకాశం లేదన్న అక్కసుతో అన్నాను గాని, తమ్ముడు చావాలని కాదమ్మా ....రవీ తమ్ముడూ...." అంటూ బావురుమన్నది అక్క. ఆ రాత్రి అందరికి శివరాత్రే అయింది. భోజనం, నిదుర మరచిపోయారు.

మర్నాడు రవికిరణ్ స్నేహబృందం వచ్చింది. వాళ్ళు ఏడ్చారు. "రవికి క్లాసు తప్పితే తప్పవచ్చుగాని, పరీక్ష తప్పటానికి వీల్లేదు, అంకుల్- అదేమిటో మేము కనుక్కుంటాము." అన్నారు ఆవేశంగా.

"కనుక్కొని ఏం చేస్తారయ్యా! నా కొడుకును తెచ్చి ఇస్తారా! లేదు ...." విరక్తిగా నవ్వాడు సురేంద్ర.

వాళ్ళు రవికిరణ్ హాల్ టిక్కెట్టు తీసుకుని హైద్రాబాద్ వచ్చారు. ప్రెస్‌లో కనుక్కుంటే ఆ నంబరు తమకు రాలేదన్నారు.

ఇంటర్ మీడియెట్ బోర్డ్‌కు వెళ్ళారు. అక్కడ ఎంక్వయిర్ చేస్తే రవికిరణ్ నంబర్ ఫస్ట్ క్లాసులో ఉంది.

"అరెరే .... సీరియల్ ఆర్డర్ తప్పింది." అన్నారు. అధికారులు తమ బాధ్యత తీరినట్టు.

"మీ నిర్లక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం పోయింది". అన్నారు విద్యార్థులు.

"బాపుండయ్యా! మేమేం చేసాం అతన్ని- చావమన్నామా! వచ్చి వాకబు చెయ్యొచ్చుగా. వేలమంది నంబర్లు ఇచ్చాము. ఇతనిది ఇవ్వటానికి బద్ధకమా!" అన్నారు కోపంగా. రవికిరణ్ స్నేహితులు చేసేది లేక వెనక్కు వచ్చారు. వారు తెచ్చిన వార్త విని మరో సారి ఇంటిల్లి పాది ఏడ్చారు. "పాడు పార్టీలు! ఇవే నా కొడుకును పొట్టన పెట్టుకున్నాయి. పార్టీ ఇవ్వకపోతే వాడు ఇంతగా సిగ్గుపడేవాడు కాదు. ఒకర్ని చూచి ఒకరు పార్టీ ఇచ్చారు. అదే మనసులో పెట్టుకున్నాడు నా బిడ్డ ...." బావురుమన్నది శ్యామల. "పార్టీ లేం చేశాయే! ప్రభుత్వ నిర్లక్ష్యం. కౌమార్య దశలో పిల్లలు ఏ చిన్న అవమానానికీ తట్టుకోలేరు. జాగ్రత్తగా చూడవలసిన బాధ్యత వారికి లేదా." అన్నాడు సురేంద్ర. ఇలా, నేరం యెవరికి వారు ఇతరులమీదికి నెడతే దోషు లెవరు!

"దోషు లెవరు?"

"రవికిరణ్ మరణానికి కారణంయెవరు! ఆ దోషం యెవరిది? వేలాది, కోట్లాది ఆర్తులు, శరణార్థులు ప్రశ్నిస్తున్నారు.

మనకు ప్రతి పనికో కార్యాలయం ఉంది అక్కడి ఉద్యోగులేం చేస్తారు. ఒక వ్యక్తి రిటైర్ అయితే, ఆ రోజే అతనికి రావల్సిన లావాదేవీలు పూర్తిచేసి, మరుసటి నెలలో పింఛను యెందుకు రాదు? అతను తిరిగి, తిరిగి కాళ్ళ చెప్పులు అరిగాక, లేదా మరణించినాక వస్తుంది.

స్కాలర్ షిప్పులు అంతే .... ప్రతిపని అంతే- దోషు లెవరు! ప్రభుత్వమా! కాదు. మరి ఉద్యోగులా కాదు.

మ రెవరు! ప్రజలు! యెదిరించలేని ప్రజలు .... అవును ప్రజలే-శాంతి దూతలయిన ప్రజలు .... అవును శాంతిదూతలు, సహనమూర్తులయిన ప్రజలు .... ప్రజలే .... ప్రభుత్వాన్ని మార్చి, యంత్రాంగాన్ని సరిదిద్దగల సమర్థులు ప్రజలే .... అంటూ వేలాది, లక్షలాది రవికిరణ్‌లు ఆర్తనాదం చేస్తున్నారు. ✱

